01ATP11F_01ATP11F.qxd 11-01-2024 PM 11:34 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 12 జనవరి 2024 పేజీలు : 04


# కలుపుకునే తత్వం లేక కక్ష సాధింపు

- ❖ సొంత పార్టీ నాయకుల ఆర్థిక మూలాలు దెబ్బతీసే కుట్ర
- ❖ నాలుగున్నర సంవత్సరాల్లో లేని దాడులు నాలుగు రోజుల్లో
- ❖ అధికార పార్టీ నాయకుల క్వారీలపై విజిలెన్స్ దాడులు
- ❖ పాఠశాలలు తనిఖీ చేసిన డిఇఓ
- ❖ అడ్డమైన నిబంధనలతో కక్ష సాధింపు
- ❖ విస్మయానికి గురవుతున్న అధికార పార్టీ నాయకులు



అధికార పార్టీ నాయకుల క్వారీలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

**కదిరి, జనవరి 11 ప్రభాతవార్త**

రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవలేదన్న సామెత కదిరి అధికార పార్టీలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇటీవల కాలంలో అధికార పార్టీ హై కమాండ్ సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డిని కాదని నియోజకవర్గ సమన్వయ కర్తగా బిఎస్ మగ్బుల్ అహ్మద్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆయనను వ్యతిరేకిస్తూ మున్సిపాలిటీతోపాటు మండలాల్లోని ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. నూతన సమన్వయ కర్తకు సహకరించే ప్రసక్తే లేదని సిట్టింగ్ ఎమ్మెల్యేకే మరోసారి అవకాశం కల్పించాలని సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని అధికార పార్టీ నాయకులు అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. అదేమీ పట్టించుకోని అధిష్టానం మగ్బుల్ అహ్మద్‌కు బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. అసలు విషయం ఇక్కడే మొదలైంది. నచ్చని అధికార పార్టీ నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ మరికొందరు తెలుగుదేశం పార్టీలోకి వలస బాట పడుతున్నారు. పట్టణంలో ప్రముఖ పాఠశాల కరస్పాండెంట్ వైకాపా నియోజకవర్గ యువ నాయకులు, వారి తమ్ముడు కౌన్సిలర్‌తోపాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ విజయవాడలో చంద్రబాబునాయుడుతో కలిశారు. త్వరలో చంద్రబాబు సమక్షంలో యువనాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరుతుండటం ఖాయమైంది. మరోవైపు బలమైన అధికార పార్టీ నాయకులు త్వరలో టిడిపి తీర్థం పుచ్చుకునే అవకాశం ఉంది. వీటన్నింటిపైన నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. జీర్ణించుకోలేని పెద్దాయన కలుపుకునే తత్వం లేక కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నట్లు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొంత పార్టీ నాయకుల ఆర్థిక మూలాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి. అధికార పార్టీకి చెందిన నాయకుల క్వారీలపై విజిలెన్స్ అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు. అడ్డమైన నిబంధనలతో ఆ ప్రాంతమంతా కలియ తిరిగి లేనిపోని శరతులు విధించారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలోని అధికార పార్టీకి చెందిన నాయకుని పాఠశాలను డిఇఓ మీనాక్షి సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. వాస్తవానికి సెలవు దినాల్లో తరగతులు నిర్వహించకపోయినప్పటికీ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రాజకీయ ఒత్తిళ్లతో నోటీసులు జారీ చేయడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. ఇదెక్కడి సంస్కృతి అని విమర్శలు గుప్పిస్తున్నారు. కష్ట కాలంలో పార్టీకి అండగా నిలబడిన సొంత పార్టీ నాయకులపైనే ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమో పార్టీ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు. బెదిరింపు దాడులకు పాల్పడడం సబబు కాదన్నారు. ఏది ఏమైనప్పటికీ అధికార పార్టీ పెద్దలు వ్యవహరిస్తున్న తీరుపట్ల పలువురు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకుంటే వైకాపాకు గడ్డుకాలం వచ్చే పరిస్థితులు ఉ న్నాయని రాజకీయ విశ్లేషకులతోపాటు సొంత పార్టీ నాయకులు తెలుపుతుండటం గమనార్హం.

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- ❖ ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుంది
- ❖ అపద్దాలకోరు చంద్రబాబును తరిమికొడదాం
- ❖ హిందూపురం వైకాపాలో విభేదాలు లేవు
- ❖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నాయకులు

**లేపాక్షి, జనవరి 11 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకుని నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అము చేస్తానని 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రా ష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోడిపల్లి, చోళసముద్రం, బిసలమానేపల్లి, నాయనపల్లి, కల్లూరు, కొండూరు గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను 99 శాతం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31.50 లక్షల ఇంటి పట్టాలను మహిళలకు అందచేయడం జరిగిందన్నారు. ఇందులో 22 లక్షల ఇళ్లను మంజూరు చేయగా దాదాపు 16 లక్షల ఇళ్లు పూర్తయ్యాయన్నారు. అపద్దాలకోరు చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు ప్రజాసంక్షేమ పథకాలను పూర్తిగా మరిచిపోయారన్నారు. రైతులకు, మహిళలకు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని మోసం చేశారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో హైదరాబాద్‌ను 10 సంవత్సరాల పాటు రాజధానిగా వినియో గించుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం పేర్కొనడం జరిగిందని, అయితే ఓటుకు నోటు కేసులో తనకు ఎక్కడ అరెస్ట్ చేస్తారేమోనని చంద్రబాబు రాత్రికి రాత్రి విజయవాడ రావడం జరిగిందన్నారు. విజయవాడలో కోట్ల రూపాయలను వెచ్చించి తాత్కాలిక రాజధానిని నిర్మిస్తున్నట్లు తనే ప్రకటించడం జరిగిందన్నారు. అమరావతి చుట్టుపక్కల తాను తన కుటుంబసభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు వేలాది ఎకరాల భూమిని కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. అయితే 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు వేలాది కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా రైతులకు మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పాలనలో పెన్షన్‌కు అర్హత 65 సంవత్సరాలుగా నిర్ణయించిందని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 60 సంవత్సరాలకు తగ్గించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పాలనలో 34 లక్షలు వున్న పెన్షన్లు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 66.70 లక్షల పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులకు పార్టీలకు అతీతంగా పెన్షన్లు మంజూరు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మహిళలకు రాజకీయంగా, ఉద్యోగపరంగా ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత జగన్‌దేనన్నారు. కరోనా సమయంలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, చంద్రబాబునాయుడు, లోకేష్‌లు హైదరాబాద్‌లో ఇంటికే పరిమితమయ్యారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనునిత్యం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ ఏ ఏ ఆసుపత్రులకు ఏది అవసరమో వాటిని గంటల వ్యవధిలో సమకూర్చారన్నారు. మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయల అప్పులు చెల్లించడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సామాగ్రితో పాటు ఎరువులు, సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. హిందూపురం వైసిపిలో ఎలాంటి వర్గవిభేదాలు లేవన్నారు. వైకాపా నాయకులు ఏకాభిప్రాయంతోనే వున్నారన్నారు. హిందూపురం నియోజకవర్గంలో బిసి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా కురుబ దీపిక, పార్లమెంట్ అభ్యర్థిగా శాంతమ్మలను ఎంపిక చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు వారిని ఆశీర్వదించాలని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి కురుబ దీపిక, పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, చౌలూరు మధుమతిరెడ్డి, హిందూపురం మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, ఎంపిపి వెంకటరత్నమ్మ, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, లీలావతి, సర్పంచులు మంజునాథ్, నందిని, నాగేంద్రకుమార్, వసుంధర, అశ్వర్థనారాయణ, సింగిల్‌విండో అధ్యక్షులు రమేష్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, లేపాక్షి నారాయణస్వామి, చోళసముద్రం ఉపసర్పంచు గొంగటివల్లి మధుసూదన్, మైనార్టీ నాయకులు నిషార్‌తో నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



చోళసముద్రంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హాజరైన మహిళలు






# రాయదుర్గం వైసీపీ అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డి

**- అధికారికంగా ప్రకటించిన అధిష్టానం - మద్దతుదారుల్లో ఆనందహేళ**







సంబరాలు చేసుకుంటున్న మద్దతుదారులు

**అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి వైసీపీ తరపున మెట్టు గోవిందరెడ్డి బరిలో ఉంటారని వైసీపీ అధిష్టాన వర్గం గురువారం రాత్రి ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు వైసీపీ తరపున బరిలో ఉండే అభ్యర్థుల మూడవ జాబితాను 21 పేర్లతో ప్రకటించారు. ఆ జాబితాలో రాష్ట్ర ఏపి ఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పేరును రాయదుర్గం స్థానానికి ఖరారు చేయడంతో రాయదుర్గం నియోజకవర్గంలో మెట్టు మద్దతు దారుల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయి. రాయదుర్గం పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి స్వగృహానికి పలువురు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి మెట్టు గోవిందరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొందరు వైసీపీ నాయకులు స్వీట్లు పంచుకున్నారు. రాయదుర్గం స్థానానికి వైసీపీ తరపున మెట్టు గోవిందరెడ్డి పేరును అధికారికంగా ప్రకటించడంతో ఆ నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు మధ్య ఉన్న గందరగోళానికి తెర దించినట్లు అయింది. రాయదుర్గం స్థానం నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా కాపురామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బరిలో నిలిపేందుకు వైసీపీ తరపున కాపు రామచంద్రారెడ్డికి వివిధ కారణాల వల్ల టికెట్టు ఇవ్వలేమని పార్టీ కోసం పని చేస్తే భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని ఆ పార్టీ అధిష్టాన వర్గం ఇప్పటికే చెప్పేసింది. అయితే తమ బాధను, తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వలేదని కోపంతో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇటీవల తాడేపల్లిలో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు, వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా లేదా అవకాశం ఇచ్చిన వేరే పార్టీకో బరిలో ఉంటానని ప్రకటించిన విషయం తెలిసిందే., గత మూడు నాలుగు రోజులుగా కాపు రామచంద్రారెడ్డికి టికెట్టు రావడం లేదని, మెట్టు గోవిందరెడ్డికే టికెట్టు ఖరారు అవుతోందని, సూచన ప్రాయంగా తెలిసినప్పటికీ అధికారికంగాప్రకటన రాకపోవ డంతో రాయదుర్గం నియోజకవర్గంలోని వైసీపీ మ ండల, గ్రామస్థాయి నాయకుల్లో గందరగోళం నెలకొని తటస్థంగా కూడా కొందరు ఉన్నారు. కొంత మంది నాయకులు, కార్య కర్తలు ఎటు పోవాలో తేల్చుకోలేక ఇబ్బందికి గురయ్యారు. అయతే వైసీపీ అధిష్టాన వర్గం గురువారం రాత్రి అధికారికంగా మెట్టు గోవిందరెడ్డి పేరు ప్రకటించడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో సస్పెన్స్ వీడినట్లైంది. వివాద రహితుడుగా.. పారిశ్రామిక వేత్తగా గుర్తింపు ఉన్న మెట్టు గోవిందరెడ్డి రాబోవు ఎన్నికల్లో వైసీపీ తరపున బరిలో దిగుతుండటం చర్చనీయాంశంగా మారింది. టిడిపి తరపున మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేరు దాదాపు ఖరారైనట్లే చెప్పవచ్చు. టీడీపీ పొలిట్‌బ్యూరోగా గుర్తింపు ఉన్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో మెట్టు గోవిందరెడ్డి పోటీ పడాల్సి ఉంది. టీడీపీ తరపున రాయదుర్గంస్థానానికి మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డిలు ఇప్పటికే ఆశిస్తున్నారు. తెర వెనుక వారి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కాలవ శ్రీనివాసులును చివరి నిమిషంలో ఎంపిగా బరిలో దింపితే తమకు అవకాశం వస్తుందని దీపక్‌రెడ్డిపూల నాగరాజు, యోచిస్తున్నారు. అయితే మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాత్రం తనకే రాయదుర్గం శాసనసభ టిడిపి టికెట్ అని ఈ విషయంలో నేను క్లియర్‌గా ఉన్నాను, మా సారు క్లియర్‌గా ఉన్నారని ధీమాతో తమ సన్నిహితుల వద్ద చెబుతుండటం గమనించ దగ్గ విషయం.

# జగనన్న తోడు లబ్దిదారుల ఖాతాలో జమ : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మెగా చెక్కు అందచేస్తున్న కలెక్టర్, తదితరులు

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 11 ప్రభాతవార్త**

తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వరుసగా 8వ విడత జగనన్న తోడు పథకం కింద పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి 10 వేలు అంతకుపైగా రుణాలు 3,95,000 మంది చిరు వ్యాపారులకు వడ్డీలేని 417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్దిదారుల్లో ఈ విడత చెల్లించాల్సిన 5.81 లక్షల మంది లబ్దిదారులకు 13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్‌తో కలిపి మొత్తం 431.58 కోట్లను బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రమీల, ఆర్టీసి జోనల్ చైర్‌పర్సన్ మంజుల, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, సిడబ్ల్యుసిచైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, జిల్లా మైనార్టీ చైర్మన్ సైపుల్ల, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఎల్‌డిఎం సత్యరాజ్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా 8వ విడత జగనన్న తోడు పథకం కింద మొత్తం 18,598 మంది లబ్దిదారులకు 19,67,81,000 రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 12,309 మంది లబ్దిదారులకు 13.02 కోట్లు, పట్టణ ప్రాంతాలకు సంబంధించి 6,289 మంది లబ్దిదారులకు 6.65 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ విడత చెల్లించాల్సిన 22,803 మంది లబ్దిదారులకు 59.45 లక్షల వడ్డీ రీయింబర్స్‌మెంట్ పంపిణీ

మిగతా 3లో...

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం ఎన్నికల అధికారుల బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, హాజరైన ఎన్నికల అధికారులు



**పుట్టపర్తి, జనవరి 11, ప్రభాతవార్త**

ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడడం ఎన్నికల అధికారుల బాధ్యత అని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మరియు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొనగా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్‌ఓ కొండయ్య, సబ్ కలెక్టర్ అపూర్వభరత్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, వంశీ, రమేష్ రెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొనా్రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవిఎంలు, వివి పాట్‌ల ఓటర్లకు విశ్వాసం కలిగేలా వివరించాలని, స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికలకు 12 వేల మంది సిబ్బందిని నియమించడం జరుగుతుందని, శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు నియోజకవర్గంలోని పిఓలు, ఎపిఓలకు కూడా శిక్షన ఇవాళ్లన్నారు. డెమోస్ట్రేషన్ ఇచ్చే టప్పుడు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాలెట్స్ యూనిట్‌లు 180 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, 16 మంది జిల్లా అధికారులను పోలింగ్ నిర్వహణపై వివిధ విధులు నిర్వహించే విధంగా ప్రత్యేక విధులు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఇప్పటికే సెక్టార్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. దివ్యాంగులు ఓటు వేసేందుకు అవసరమైన రవాణ, పోలింగ్ కేంద్రాలలో సులబంగ్గా ప్రవేశించేందుకు ప్రత్యేక చర్యలు చేటప్టాలని, నియోజకవర్గానికి సుమారు 10 మంది మాస్టర్ ట్రైనర్లఉ నియమించడం జరిగిందన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఈ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్‌లు కమీషనర్లు, ఎంపిడిఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు సభలకు భారీగా జనం రాకతో**

# తాడేపల్లిలో వణుకు మొదలైంది

**- అనంతలో అన్ని సీట్లు గెలుస్తాం**
**- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్

**అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో**

రా కదలిరా అనే పేరుతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చేప ట్టిన సభలకు జనం భారీగా వస్తుం డటంతో తాడేపల్లిలో వణుకు మొద లైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి భస్మాసురుడిలా మారారని, మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు ఆరోపించారు. జగన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన రోజు నుంచి విధ్వం సకర పాలన సాగుతోందని, దీని వలన వ్యవస్థలు సైతం దెబ్బతిన్నా యని వ్యాఖ్యానించారు. అడుగడు గునా అవినీతి, దౌర్జన్యాలు, అక్రమ సంపాదనలే కనిపిస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ పాలనతో విసిగిపోయి ఉన్నారన్నారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారని, రాష్ట్రం లో పరిశ్రమలు ఒక్కటి కూడా రాలే దన్నారు. రాప్తాడు వంటి ప్రాంతం లో వచ్చిన జాకీ పరిశ్రమ కూడా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుల బెదిరింపులతో పక్క రాష్ట్రానికి వెళ్లి పోయిందని సునీత అన్నారు. మరోవైపు శ్రీరామ్ మాట్లా డుతూ. ఎమ్మెల్యే కేతిరెడ్డి భూ దందాల వలన ధర్మవరం ప్రాంతం వైపు చూడాలంటేనే భయపడే పరి స్థితి ఉందన్నారు. ఇటు రాప్తాడు, అటు ధర్మవరంలో ఇసుక, గ్రానైట్, మట్టి, రియల్‌ఎస్టేట్ మాఫియా లతో కోట్ల రూపాయలు దోపిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం

మిగతా 3లో...

# అబ్బురపరచిన శ్రీసత్యసాయి విద్యార్థుల విన్యాసాలు

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**పుట్టపర్తిటౌన్, జనవరి 11, ప్రభాతవార్త**

ప్రశాంతినిలయంలోని శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో సత్యసాయి విద్యాసంస్థలు నిర్వహించిన ఆటల విన్యాసాలు ఆహుతులను అబ్బురపరచాయి. గురువారం స్టేడియంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ చక్రవర్తి, ట్రస్ట్ సభ్యులు నాగానంద్, డాక్టర్ మోహన్‌లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రశాంతి నిలయం, అనంతపురం, ముత్తనహళ్ళి, బృందావన్ క్యాం ప్‌లు, ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాలకు చెందిన సత్యసాయి విద్యార్థులు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ప్రతి యేటా జనవరి 11న ఈ స్పోర్ట్స్‌మీట్ నిర్వహిుంచడం ఆనవాయితీగా వస్తోంది. తొలుత సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక వాహనంలో ఉంచి సభావేదిక వద్దకు తీసుకురాగా, అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒళ్ళు గగుర్పొడిచే మోటార్‌బైక్ విన్యాసాలు, సింహనాట్యం, మహాభారతం, రామాయణం ఘట్టాలు, జిమ్నాస్టిక్స్, కర్ర సాము, సైకిల్ ఛేజింగ్, తాడుపై విన్యాసాలు, కరాటే, బంగాజంప్, పంజాబ్ నృత్యాలు, కత్తిసాము తదితర ఆటల విన్యాసాలు శ్రోతలను ఆమితంగా ఆకట్టుకున్నాయి. ఉదయం 08:30 గంటల నుండి 11 గంటల వరకు కళా శాల విద్యార్థులు, చిన్నారులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఇతర అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు వేలసంఖ్య లో ప్రేక్షకులు పాల్గొన్నారు.

# నల్లారి రాజేశ్వరికి రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు


అవార్డు అందుకుంటున్న దృశ్యం



సంబరాల ఆహ్వాన పత్రం

అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో

.ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్, సామాజిక కార్య కర్తల నల్లాని రాజేశ్వరికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట పురస్కారం దక్కింది. ఈ మేరకు రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిలేఖ పంపారు. ఏలూరు వై.ఎం.హెచ్.ఏ.హాల్లో గురువారం సాహిత్య సంక్రాంతి సంబరాల్లో విశిష్ట అవార్డును ప్రధానం చేశారు. (అని వార్య కారణాల వల్ల రాజేశ్వరి హాజరుకాలేక పోవడంతో, ఆమె ప్రతినిధిగా కవి గుత్తా హరికి అవార్డును అందజేశారు). ఈ కార్యక్రమంలో ఏపి సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్, ప్రముఖ రచయిత్రి బోయి హైమావతి, కార్పోరేటర్ శ్రీదేవి, ఏపి సృజ నాత్మకత, సంస్కృతి సమితి సిఇఓ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు. సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామానికి చెందిన నల్లాని రాజేశ్వరి విద్య, సాహిత్య, సామాజిక రంగాల్లో బహుముఖ సేవలంది స్తున్నారు. అనంత పురం జిల్లా బాలల సంక్షేమ సమితి (సిడబ్ల్యూసి) చైర్‌పర్సన్‌గా 2018- 2021 కాలంలో విశేష సేవలందించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 2015లో రాజ్య మహిళ సమ్మాన్ అవార్డును అందు కున్నారు. ఈ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నో అవార్డులను, ప్రశం సాపత్రా లను అందుకున్నారు.

# వేమన జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## - వంద విద్యా సంస్థలలో వేమన పద్య పోటీల గోడపత్రికల ఆవిష్కరణ



వేమన చిత్రపటాలు


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో

వేమన జయంతిని జనవరి 19వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విశ్రాంత వైస్‌ఛాన్స్‌లర్, వేమన ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కూడా రామకృష్ణారెడ్డి, ఫౌండేషన్ కార్యదర్శి, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డిలు గురువారం రోజు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లాగా వేమన జయంతిని గ్రామ సాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంగా కొనసాగించాలని కోరారు. వేమన ఫౌండేషన్ వంద పాఠశాలలో నిర్వహిస్తున్న పద్య పోటీల కార్యక్రమం జయప్రదం చేయాలని గోడపత్రికలు, వేమన చిత్రప టాలను విడుదల చేశారు. ఎంపిక చేసిన వంద పాఠశాలలకు ప్రశంసా పత్రాలు, వేమన పుస్తకాలు, పథకాలు, వేమ చిత్రపటం పంపుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వేమన స్మృతి కేంద్రమైన కటారుపల్లి గ్రామంలో సౌకర్యాలు అభివృద్ధి చేయాలని, వేమన పరిశోధన పీఠం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్‌కెయు విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యు లు శంకర్‌నాయక్, రవీంద్రరాజు, ఫౌండేషన్ సభ్యులు కృష్ణారెడ్డి, లోకన్న, నాగేశారెడ్డి, రామ్మోహన్, నరసింహారెడ్డి, కవులు ఎ.నాగేంద్ర పూజారి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సిపికి గుడ్ బై చెప్పిన పోతుల నాగరాజు

## వైసిపిలో చేరినప్పటి నుంచి మాట్లాడించే నాదుడేలేడు - రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తా పోతుల నాగరాజు


పోతుల నాగరాజు

అనంతపురం రూరల్,జనవరి 11ప్రభాతవార్త:

అనంత జిల్లా బిసి నాయకుడు పోతుల నాగరాజు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షల తరుపున పోటీ చేసి ఆ ఎన్నికల ఫలితాల తరువాత ఆరు నెలల కిందట వైఎస్సాఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అయితే ఆరు నెలలు ఆయిన ఆ పార్టీలో మాట్లాడించే నాదుడు లేకపోవడంతో ఆయన వైఎస్సాఆర్‌సిపికి గుడ్ బై చెప్పి ఆ పార్టీ వీడుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల తరుపున అనేక ఉద్యమాలు చేసి బడుగు,బలహీన వర్గాల సమస్యలను అనేకంగా పరిష్కరించి మచ్చలేని నాయకుడుగా పేరు పొందడం జరిగిందన్నారు.గతంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నన్ను మాయమాటలతో మోసం చేయడం జరిగిందన్నారు. తరువాత ఎమ్మెల్సీగా పోటీ చేసి మంచి ఓటు బ్యాంక్‌తో ప్రజాదరణ పొందడం జరిగిందన్నారు. ఇలా నేను ప్రతి ఒక్కరి నమ్మి మోసపోయా న్నారన్నా రు.ప్రజలలో నాకు ప్రజలలో ఉన్న ఆదరణ చూసి వైసిపి నాయకత్వం పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని అంతే నేను వైసిపిలోకి వెళ్ళినప్పటి నుంచి నిన్నటీ వరకు వైసిపి నాయకులు ఎవరు నా పోన్ లిప్ చేయని పరి స్థితి నెలకొవదని ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అర్థంకావడం లేద న్నారు.టిడిపి,వైసిపి బిసిల పార్టీలు అంటు బిసిల ఓట్లు కొల్లగొడుతూ బిసిలను మాత్రం మోసం చేయ డం జరుగుతుందన్నారు. ఇంవతా చూస్తూ తాను వైసిపిలో ఇమడ లేక పార్టీని వాడుతున్నట్లు తెలిపా రు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను ఆదరించి నాకు ఓటు వేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేసి వైసిపిలో చేరినందుకు వారందరికి క్షమాపణ చెబుతున్నారన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్య ర్థిగా రాప్తాడు నియోజకవర్గంలో పోటీ చేసి టిడిపి, వైసిపిలకు నా సత్తా ఏమిటో చూపిస్తానారన్నారు.

# సాహిత్య అకాడమీ సంబరాలు


కవులను సత్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఏలూరులో నిర్వహించబడిన సాహితీ సంక్రాంతి సంబరాలలో 250 మంది కవులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించడం జరిగి ంది. సాహితీ అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, బోయిహైమ వతి, కార్పోరేటర్ శ్రీదేవి చేతుల మీదుగా విశిష్ట కవులను విశిష్ట అతిథులను ప్రత్యేక కవులను గుర్తించి సత్కరించ డం, నగదు బహుమానాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురంకు చెందిన సింగాడి శోభామణి సాహితీ సేవలను కృషి నా ప్రత్యేకంగా గుర్తించి ప్రశంసా పత్రం జ్ఞాపిక ముఖ్య ఉన్న అతిథులు చేతు ల మీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

# దండు శ్రీనివాసులుని సన్మానించి ఆర్‌డిఎస్ కోఆర్డినేటర్ మదమంచి శ్రీధర్


దండు శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, జనవరి 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఆర్‌టిఎస్ కో ఆర్డినేటర్ మదమంచి శ్రీదర్ ఎంపికైన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీ నివాసులుతో కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించారు. ఈసందర్భ ంగా పూల బొకేను అందించి కృతజ్ఞతలు తెలియజేస్తూ తనపై నమ్మకాన్ని ఉంచి తనకు ఈ అవకాశం అందించిన పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శ్రీనివాసులు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# 110 జీవో అమలు చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వినతి


మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త

ఎస్కేయూనివర్సిటీలో పని చేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్స్‌కు 110 జీవో అమలు చేయాలని కోరుతూ హిందూపురం నియోజక వర్గంలో పర్యటిస్తున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కొండూరు పంచాయితీ పార్టీ సమ న్వయ కమిటీ సమావేశంలో కలిసి అకాడమిక్ కన్సల్టెంట్ల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా యూనివర్సిటీలో 80 మందికిపైగా మేము అకాడమిక్ కన్సల్టెంట్స్‌గా గంటల ప్రకారం వేతనంతో పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ వర్సిటీలలో మా మాదిరి పని చేస్తున్న అకడమిక్ కన్స ల్టెంట్స్‌కు గంటల ప్రకారం వేతనం కాకుండా 110 జీవోను అమలు చేసి నెల వేతనం ఇవ్వడం జరుగుతోందని వారు ఆయనకి తెలియజేశారు. మాకు మాత్రం ఇంత వరకు జీవోను అమలు చేయలేదని వారు ఇన్‌చార్జ్ మంత్రికి విన్నవించారు. ఉన్నత వ ఇద్యను అభ్యసించి చాలీ చాలని జీతాలకు పని చేస్తున్నామని ఎలాగైనా మీరే మాకు న్యాయం చేయాలని వారు ఆయన్ను కోరారు. దీనికి ఆయన స్పందించి మీకు న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేసినట్లు వర్సిటీ అకాడమిక్ కన్సలె ంట్స్ కన్వీనర్ సయ్యద్ ఉసేని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు జయచం ద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి వీరరాజు, కమలాకర్, కరుణాకర్, జమ్మన్న, ఆదిశే ఖర్‌రెడ్డి, సాకే రాజు, గణేష్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ - త్వరలో రెడ్ల ఆత్మీయ సభ


ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 11 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ కార్య క్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కు మార్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు బయపరెడ్డి లు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆయన గురించి భవిష్యత్తు తరాల వారికి తెలిపే విధంగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ విగ్రహాన్ని తాము ఆవిష్కరించడం మా అదృష్టమన్నారు. కుల, మతాలకు అతీతంగా దేశం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులను ప్రతి ఒక్కరూ గుర్తిం చుకోవాలని వారికి ప్రభుత్వాలు కూడా గౌరవం ఇవ్వాలన్నదే మా నినాద మనా న్నరు. విగ్రహావిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్ల ఆత్మీయసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గంగులకుంట కేశవరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నితిన్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ పాటిల్ రామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షులు హనుమంతరెడ్డి, జిల్లా నాయకులు ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, చవ్వా హనుమంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన మాస్టర్ మైండ్స్ విద్యార్థి కె.మహేంద్రధోని


కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 11 ప్రభాతవార్త

నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు అనంతపురం నగరానికి చెందిన మాస్టర్ మైండ్స్ కళాశాల విద్యార్థి మహేష్ ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12వతేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరి ంచుకుని మహారాష్ట్రలోని నాసిక్ 27వ నేషనల్ యూత్ ఫెస్టివల్ జరుగు తోందని ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడి హాజరై యువతకు తన సందేశాన్ని తెలియచేస్తారన్నారు. తమ కళాశాలలో మొదటి సంవత్సరం చదువున్న కె.మహేంద్రధోనిను ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ ఏర్పాటు చేసుకోవడానికి నెహ్రూ యువ కేంద్ర అనంతపురం శాఖ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని విద్యార్థిని ఎంపిక చేసినందుకు నెహ్రూ యువకేంద్ర అనంతపురం శాఖ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, జిల్లా యూత్ అడ్వైజరీ కమిటీ సభ్యులు బిసాతి భరత్, సుంకర రమేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎల్లనూరు ప్రసాద్


నియామక పత్రం అందుకుంటున్న ఎల్లనూరు ప్రసాద్

అనంతపురం కల్చరల్, జనవరి 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్‌డెవలప్‌మెంట్‌కార్పోరేషన డైరెక్టర్‌గా ఎల్లనూరు ప్రసాద్ నియమితులయ్యారు. గురువారం విజయవాడలో రాష్ట్ర నాయీబ్రా హ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరే షన్ తొండ మల్లు పుల్లయ్య చేతులు మీదుగా ప్రసాద్ నియామక ఉత్తర్వులు అందుకున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన అనం తపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, రాష్ట్రకార్పోరేషన్ చైర్మన్ పుల్లయ్య, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్య, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయీ బ్రాహ్మ ణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ.. టిడిపి సీనియర్ నేత పిజెఆర్


మాట్లాడుతున్న టిడిపి సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో

.ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అమలు చేసిన పథ కాలే అని, అవి కూడా పూర్తి స్థాయిలో వైసీపీ అమలు చేయలేదన్నారు. గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశ ంపార్టీ నియోజకవర్గ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైఫల్యం చెందింద న్నారు. కాంట్రాక్టు ఉద్యోగు లను రెగ్యులర్ చేయడం, ఉద్యోగుల జీతాల పెంపు, పిఆర్‌సి అమలు కాలేదన్నారు.

ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇవన్ని హామీలను అంటే ఆటో వాళ్లకి వైఎస్ఆర్ వాహన మిత్ర ఈ పథకంతో ఆటో వాళ్లకి ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఎందుకంటే ఆటో వాళ్లకి లైఫ్ ఇన్సురెన్స్ 350 ఉండేదని కానీ ఇప్పుడు అది 750 రూపాయలు పెంచారని దాని వల్ల ఆటో వాళ్లకి ఈ పథకంతో ఉపయోగం లేదని అన్నారు. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి విద్యార్థికి స్కాలర్ అందేదని తెలుగుదేశ ంపార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పట్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేశారన్నారు. రైతులకు క్రాప్ ఇన్సురెన్స్ ఇచ్చేవారని, ఇప్పుడు ప్రస్తుతం ఉన్న వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర కల్పించడంలో జగన్‌మో హన్‌రెడ్డి మాట తప్పారన్నారు. మద్య పానం పూర్తి నిషేధం చేస్తామని మద్యం అమ్మకాల మీద వైఎస్ఆర్‌సిపి ప్రభు త్వం నడుస్తోంద న్నారు. ఇసుక మాఫి యా లిక్కర్ మాఫియా భూ దందాలు ఈ నాలుగు న్నర సంవత్స రాలలో ఎక్కువ య్యాయన్నారు. కేంద్ర మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్న జగన్‌మోహన్‌రెడ్డి ఇంత వరకు ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఇంత వరకు పూర్తి చేయలేద న్నారు. కూల్చడం కాల్చడమే జగన్ నైజ ం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియో జక వర్గం అభివృద్ధికి నిధులు విడుదల చేసారని కానీ ఇప్పుడు నియోజ కవర్గంలో ఎమ్మె ల్యే అంటే ఎవరో కూడా ప్రజలకు తెలియడం లేదని కేవలం ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉండి బటన్ నొక్కడం వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. గతంలో ఓటు బ్యాంకు వైఎస్ఆర్‌సిపికి 45 శాతం ఉండేదని ఇప్పుడు కేవలం 25 శాతానికి పడిపోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి పార్టీలు అధికారంలోకి వస్తాయన్నారు.

# పామిడిలో కొనసాగుతున్న కాలువలు, వాగులు, ప్రభుత్వ భూములు, స్థలాల ఆక్రమణలు

## - జాతీయరహదారి ప్రక్కనున్నది ప్రభుత్వ స్థలామా.. లేక ప్రైవేట్ వ్యక్తులదా..? - ఒకసారి ప్రభుత్వానికి ఇచ్చిన స్థలాన్ని తిరిగి పొందే హక్కు ప్రైవైట్ వ్యక్తులకుందా - ప్రభుత్వ నిభంధనలకు అనుగుణంగా దారాదత్తం చేస్తున్నారా.. లేక లోపాయికారి ఒప్పందమా - పంచాయతీ రెవెన్యూ అధికారుల తీరుపై విమర్శల వెల్లువ


2023 మే 3న స్థలాన్ని అప్పటి ఆర్డీఓతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి (ఫైల్‌ఫోటో)


శ్రీ అంబాభవాని దేవాలయం బిసి కాలనీకి అనుకుని జాతీయరహదారికి ప్రక్కనన్ను రూ.కోట్ల విలువ చేసే స్థలం ఇదే.

పామిడి, జనవరి 11 ప్రభాతవార్త

పట్టణంలో రోజురోజుకు ప్రభుత్వ స్థలాలు, భూములు, కాలువలు, వాగులు ఆక్రమణలకు గురవుతున్న క్రమంలో అధికారులు పట్టించుకో కపోవటం కారణ ంగా ఆక్రమణదారులు ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రయాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ అంబాభవాని దేవాలయం బిసి కాలనీకి అనుకుని జాతీయరహదారికి ప్రక్కనన్ను రూ.కోట్ల విలువ చేసే స్థలం అసలు ప్రభుత్వానిదా.. లేక ప్రైవేట్ వ్యక్తులదా.. అన్నది అంతుపట్టని విధంగా తయారైంది. గత కొన్నేళ్ళ నుండి పట్టణంలో అనేక చోట్ల ప్రభుత్వ స్థలాలు భూములు ఆక్రమ ణలకు గురవుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువ య్యారు. గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తూ భూకబ్జాదారులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుంటున్న కారణంగానే ఇక్కడి ప్రభుత్వ భూములు, స్థలాలు, కాలువలు, వాగులు సైతం ఆక్రమణల కు గువుతూ రూ.లక్షలు చేతులు మారుతున్నాయన్నది పలువురి వాదన. అన్యాక్రాంతం అవుతున్న సాగునీటి కాలువలు, వాగులు పరిరక్షించేందుకు సుప్రింకోర్టు అదేశాలున్నాయని అందువల్ల ఆక్రమణలు, కబ్జాలకు గురయ్యే కాలువలను పరిశీలిస్తాం.. పరిరక్షిస్తాం.. అంటూ ప్రకటించిన గ్రామపంచా యతీ అధికారులు ఆధిశగా చర్యలు చేపట్టకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు పెద్దకాలువ, గంగిరెడ్డికాలువ, బస్టాండ్ సమీ పం నుండి బైపాస్‌గుండా సాగుతున్న కాలువల్లో పారుతున్న నీటితో కాలువల కిందనున్న పంట పొలాలు కళకళలాడేవని అయితే ప్రస్తుత తరుణంలో కాలు వలు కనుమరుగై డ్రైనేజీ కాలువలుగా దర్శన మిస్తుండటం బాధకం అని 80 ఏళ్ళకు పైబడిని ముసలివారు వాఖ్యానిస్తుండటం గమనార్హం. శ్రీ అంబాభవాని దేవాలయం ప్రాంతం బిసి కాలనీ రూపాంతరం చెందినప్పుడు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన భూమిని కొంత ప్రభుత్వానికి ఇచ్చినట్లు సమాచారం. తద్వార అక్కడి పట్టాల పంపిణీ అనంతరం గ్రామపంచాయతీ ఆదీనంలో ఉన్నటువంటి జాతీయరహదారి పక్కనున్న సదరు స్థలంలో అప్పటి అధికారులు సామూహిక మరుగుదొడ్లను నిర్మించారు. కాలక్రమేనా ప్రభుత్వాలు ప్రతిఇంటికి మరుగుదొడ్డి నిర్మాణానికి నిధులను మంజూరు చేయటం తద్వార ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్ళకు మరుగుదొడ్లను నిర్మించుకోవటంతో అక్కడున్న సామూహిక మరుగుదొడ్డి వాడుకలో లేకపోవటం కొంతమేర సితిలావస్థకు చేరుకుంది. బిసి కాలనీ రూపాంతరం చెందినప్పుడు తమ కుటింబీకులు సామూహిక మరుగుదొడ్డి స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చారని అందువల్ల ఆస్థలం మాదే అంటూ సితిలావస్థలోని సామూహిక మరుగుదొడ్డిని పూర్తిగా తొలగించిన ఓ వ్యక్తి క్లీన్ చేయించి బిసి కాలనీ నుండి జాతీయరహదారికి ఉన్నటువంటి రోడ్డు సైతం మూసి వేయటానికి ప్రయత్నించగా అక్కడి ప్రజలు సదరు వ్యక్తి చర్యలను అడ్డుకున్నారు. ఈక్రమంలో గత ఏడాది మే 23న ప్రభుత్వ పాఠశాలలో జరిగిన నాడు- నేడు పథకం పనులను పరిశీలించేందుకు బిసి కాలనీలో పర్య టించిన జిల్లా కలెక్టర్ గౌతమిని కలిసి ప్రజలు ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతుందని పరింక్షించాలని కోరటం స్పందిందిన అమె అక్కడి స్థలాన్ని పరిశీలించి పక్కనున్న అప్పటి ఆర్డీఓ రవీంద్రకు విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు కూడా ఇచ్చారు. ఈనేపధ్యంలో అక్కడి స్థలాన్ని పరిశీలించిన స్థానిక అధికారులు ఇది ప్రభుత్వ స్థలం అంటూ బోర్డును కూడా పాతినట్లు తెలు స్తుండగా కొద్దిరోజులకే బోర్డు మాయమై అక్కడి స్థలంను గ్రావెల్‌తో నింపివే సిన కొందరు వ్యక్తులు పెట్రోల్‌బంకు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలను ప్రారంభిస్తుండటం కొసమెరుపు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఒకసారి ప్రభుత్వానికి ఇచ్చన స్థలాన్ని తిరిగి తీసుకొకుని హక్కు ప్రైవేట్ వ్యక్తుల కుం దా.. అలా అయితే పట్టణంలోని దాతలు ఇచ్చన స్థలా ల్లోనే ప్రభుత్వ జూని యర్ కళాశాల, మోడల్‌స్కూల్, ప్రభుత్వాసుపత్రి ఇలా పలు ప్రభుత్వ కా ర్యాలయాలు భవనాలు నిర్మాణమయ్యాయి మరి దాతలు తిరిగి ఇవ్వాలని కోరితే అధికార యంత్రాంగం వాటన్నింటినీ మూసి వేసి స్థలాలను అప్పగి స్తారా.. ఏ నిభం దనలకు అనుగుణంగా ప్రభుత్వానికి ఇచ్చిన స్థలాలను భూములను తిరిగి దాతలకు ఇస్తారో తెలియ జేయాల్సిన అవసరం ఎంతై నావుంది. రూ.కోట్ల విలువ చేసే కాలువలు, వాగులు, ప్రభుత్వ స్థలాలు, భూ ములు ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ అధికార యంత్రాంగం దారుణం అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించిన శ్రీ అంబాభవాని దేవాలయం బిసి కాలనీకి అనుకుని జాతీయ రహదారికి ప్రక్క నన్ను రూ.కోట్ల విలువ చేసే స్థలం గతంలో ఓ వ్యక్తి ఎందు కోసం ప్రభుత్వానికి ఇచ్చారు.. ఇదివరకు అక్కడున్న సామూహిక మరుగుదొడ్డిని పూర్తిగా తొలగించి అక్కడ నిర్మాణాలను చేపడుతున్న వారెవెరు.. ఒకసారి ప్రభుత్వా నికి ఇచ్చన స్థలం తిరిగి పొందే హక్కు దాతకు ఉందా.. అధికారులు కూడా ప్రభుత్వానికి ఇచ్చన స్థలాన్ని దాతకు తిరిగి ఏ నిభంధనల మేరకు ఇస్తా రు.. అసలు అక్కడి స్థలం ప్రభుత్వానిదా.. లేక ప్రైవేట్ వ్యక్తులదా.. అన్నది తేల్చాల్సి వుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# టీడీపీ మినీ మేనిఫెస్టోతో పేదలందరికి సంక్షేమ పథకాలు - టీడీపీ ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ


బాబుషూరిటీ భవిష్యత్తుగ్యారెంటీ కార్యకమంలో పాల్గొన్న బండారు శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం జనవరి 11 ప్రభాతవార్త

టీడీపీ మినీ మేనిఫెస్టోతో పేద లందరికి సంక్షేమ పథకాలు అందుతాయని శింగనమల నియో జకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పొడరాళ్ళ గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తుకి గ్యారె ంటీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్బంగ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కర పత్రలను పంపిణీచేస్తు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనం త రం వారు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రన్ని అప్పులపాలుచేశారని రాష్ట్రంలో రాజారెడ్డి పాలన నడుస్తోంది, ఇప్పటికే నవ రత్నల పేరుతో ప్రజలకు కోతలు పెఉట్టి అర్హులైన పేదలకు అన్యాయం జరిగి ందని తెలిపారు.2024లో టీడీపీ అదికారంలోకి రావడం ఖాయమ న్నారు. అదికారం చేపట్టిన వెంటనే ప్రజలకు చమేనిఫెస్టోలో చెప్పిన విధంగా తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారం దరికి ఒక్కొక్కరికి ఏడాదికిరూ,15000 లు,ఆడబిడ్డ నిధి నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ,1500లు,దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఉచిత ంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, ప్రతి రైతుకు ఏటా రూ, 20,000 ఆర్థిక సహాయం, యువగళం ద్వారా 20,మంది యువతకు ఉపాధి,నిరుద్యో గులకు నిరుద్యోగ భృతి,ఇంటిం టికి మంచి నీళ్ళ కొళాయి తదితిర పథకాలను అందజేయనున్నారు .వచ్చే ఎన్ని కల్లో టీడీపీకి ఓటు వేసి అదికారం లోకి తీసుకరావాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో వారి వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు పసు పుల హనుమంతురెడ్డి, దండు వారిపల్లి ఆదినారాయణ, జొన్న రామయ్య,అగ్రహారం రాము, శీనా, నాగార్జున, రమేష్, భాభాఫకృద్దీన్ వలి, జింకా శివా,ఓబుల పతి, రామచంద్ర తోపాటు పలువురు టీడీపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# జగనన్న తోడు లబ్దిదారుల ఖాతాలో జమ : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, తదితరులు

(మొదటి పేజీ తరువాయి ) చేశామన్నారు. జగనన్న తోడు పథకం కింద లబ్ది పొందిన లబ్దిదారులు అందరూ అన్ని విధాల అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణానికి చెందిన లబ్దిదారురాలు లక్ష్మీదేవి ముఖ్యమంత్రితో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ తాను పూల వ్యాపారం, టైలరింగ్ చేస్తున్నానని తన భర్త మెకానిక్‌గా పనిచేస్తున్నాడని 2019 కరోనా సమయంలో వ్యాపారాలు లేక తాము చాలా ఇబ్బంది పడ్డామన్నారు. అలాంటి సమయంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ మమ్ములను ఎంతగానో ఆదుకుందని సచివాలయం ఉద్యోగులు తమ ఇంటి వద్దకు వచ్చి జగనన్న తోడు పథకం కింద 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని దరఖాస్తు చేసుకోవాలని చెప్పి తమ చేత దరఖాస్తు చేయించా రని దీంతో పది వేల రూపాయలు తమ బ్యాంకు ఖాతాలో పడ్డాయన్నారు. తరువాత తాము ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకోగలిగామన్నారు. తిరిగి చెల్లించిన డబ్బుకు వడ్డీ తిరిగి వస్తోందని, అలాగే వడ్డీని తిరిగి పొందుతున్నామన్నారు. దేశంలో వడ్డీ డబ్బులు వెనక్కి ఇవ్వడం ఎక్కడాలేద న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులం, మతం, రాజకీయం చూడకుండా అన్ని రకాల సంక్షేమ పథకాలను అర్హులందరికి అందిస్తున్నారన్నారు. మాకు చిరు వ్యాపారస్తులు అనే గుర్తింపు కార్డు ఇచ్చారని, సిఎం ఇచ్చిన ప్రోత్సా హంతో మా ఆయనకు మా కుటుంబానికి తోడుగా వుంటున్నారని రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా రాబోయే కాలంలో కూడా మీరే వుండాలన్నారు. ఈ సందర్భం గా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతి వృత్తుల వారికి రోజు వారి పెట్టుబడి ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి లేకుండా వారి పరిస్థితి మార్చాలన్న సమున్నత లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఏటా 10 వేల రూపాయల చొప్పున వడ్డీలేని రుణాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందచేయడం హర్షనీ యమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, తదితరులు లబ్దిదారులకు జగనన్న తోడు పథకం కింద మెగా చెక్కు అందచే శారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు తమ అభిప్రాయాలను తెలియచేశారు.

# చంద్రబాబు సభలకు భారీగా జనం రాకతో తాడేపల్లిలో వణుకు మొదలైంది

(మొదటి పేజీ తరువాయి ) పార్టీ హయాంలో ఉన్న వనరులను వినియోగించుకుంటూ సంపద సృష్టి, పరిశ్రమల స్థాపన దిశగా అడుగులు వేస్తే.. వైసీపీ హయాంలో ఉన్న వనరులు దోపిడి చేస్తూ ముందుకు సాగారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన భూములు రికార్డులు తారుమారు చేసి వాటిని అమ్ముకునేందుకు వైకాపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.

భూ హక్కు చట్టం అమలైతే అనేక ఇబ్బందులు వస్తాయని, వాటిని కూడా ఈ అవినీతి ముఖ్యమంత్రి తాకట్టు పెట్టి రుణాలు తెస్తాడన్నారు. ఇలాంటి అరాచకాలను చూసి ప్రజలు విసిగిపోయారన్నారు. అందుకే చంద్రబాబు తప్ప ఈ రాష్ట్రానికి ఎవరూ కాపాడలేరని ఆయన చేపట్టిన రా కదలిరా బహిరంగ సభకు విశేష జనవాహిని తరలివస్తోం దన్నారు. రాష్ట్రంలో ప్రజలకు వైఎస్ఆర్‌సిపి చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూపేందుకు చంద్రబాబు రా కదలిరా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి, అన్యాయాలపై ప్రశ్నల వర్గం కురిపిస్తుంటే.. తాడేపల్లిలో వణుకు మొదలైం దన్నారు. ఇటు జనం కూడా భారీగా తరలి రావడం వలన తెలుగుదేశం పార్టీలో రెట్టింపు ఉత్సాహంతో కనిపిస్తోందన్నారు. ఈ ఉత్సాహం చూస్తుంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నామన్నది నిజం అన్నారు.

